www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :38 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30 గురువారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 38 | Rangareddy | Editor : Yela.Purushotham | 30 Thursday , APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఎస్సెస్సీ ఫలితాల్లో తెలంగాణకు రికార్డు స్థాయి ఉత్తీర్ణత

హైదరాబాద్, 29 ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు–మార్చి 2026 ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈసారి మొత్తం ఉత్తీర్ణత శాతం 95.15గా నమోదై గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించగా, ఏప్రిల్ 23 నుంచి మూల్యాంకనం పూర్తి చేశారు. మొత్తం 5,26,166 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 4,91,774 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 94.07 కాగా, బాలికల ఉత్తీర్ణత శాతం 96.26గా నమోదు అయింది. గత సంవత్సరంతో పోలిస్తే మొత్తం ఉత్తీర్ణతలో 2.19 శాతం పెరుగుదల కనిపించింది. జిల్లాల వారీగా పరిశీలిస్తే ములుగు జిల్లా 99.30 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాద్ జిల్లా 89.23 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది. రాష్ట్ర స్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలలు 99.10 శాతం ఉత్తీర్ణతతో ముందంజలో నిలిచాయి. విద్యార్థుల విభాగాల వారీగా చూస్తే ప్రభుత్వ పాఠశాలల్లో 86.18 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 93.53 శాతం, మోడల్ పాఠశాలల్లో 97.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేట్ పాఠశాలల్లో 95.81 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి మొత్తం 5,731 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 6 పాఠశాలలు ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించలేకపోయాయి. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల్లో కూడా మంచి ఫలితాలు నమోదయ్యాయి. ఫలితాలను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చూడవచ్చు.




అలాగే మీ సేవా వాట్సాప్ సేవ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే అవకాశం కల్పించారు. అదనంగా రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు ఏప్రిల్ 30 నుంచి మే 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు రూ.500, రీ వెరిఫికేషన్‌కు ప్రతి సబ్జెక్టుకు రూ.1000 ఫీజు నిర్ణయించారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం ఎస్సెస్సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## మల్లారెడ్డి ఆశీస్సులతో... రాగిరి టీంకు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా!





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29, నగర్ నిజాం ప్రతినిధి:** మల్లారెడ్డి అన్న గారి ప్రియ శిష్యులు, ఆత్మీయ సోదరులలో ఒకరైన రాగిరి టీంకు గౌడ్ గారి జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పుట్టినరోజును పురస్కరించుకుని జాలిగం రాకేష్ గారు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. రాగిరి టీంకు గౌడ్ గారి సేవలను, వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ పలువురు మాట్లాడుతూ, ఆయన మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు, మిత్రులు మాట్లాడుతూ– వారి జీవితంలో ఆయురారోగ్యాలు, ఆనందాలు, విజయాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నమ్మకమైన సంస్థ
నాణ్యమైన బోధన
నిజమైన ఫలితాలు



ESTD : 1990
రావూస్ జూనియర్ కళాశాల
JEE (MAINS)/NEET ACADEMY
పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర, బండార్ నగర్, వనపర్తి.

UNSTOPPABLE IN WANAPARTHY & UN BEATABLE IN TELANGANA - IPE 2026 RESULTS

STATE TOP MARKS 996 Sr. MPC HASITHA SREE
Sr. MPC&BPC 1
STATE TOP MARKS 994 Sr. BiPC M. GEETHANJALI

STATE TOP MARKS 468 Jr. MPC PRANAYA TEJA & LAVANYA
Jr. MPC&BPC 1
STATE TOP MARKS 438 Jr. BiPC G. BHEEMESH

ABOVE 900 (MPC) (BiPC) 53 STUDENTS
ABOVE 460 (MPC) 19 STUDENTS
ABOVE 466 (MPC) 4 STUDENTS
ABOVE 430 (BPC) 7 STUDENTS

Jr. MEC 496 M. CHARLESH
Jr.MEC 494 P. AKSHAYA
Jr.CEC 473 SUDHANVA
Sr.CEC 979 P. KEERTHANA

ABOVE 400 81 STUDENTS
ABOVE 467 (MPC) 5 STUDENTS
ABOVE 465 (MPC) 5 STUDENTS

ADMISSIONS జరుగుచున్నవి
PRINCIPAL:9177016767

www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 37 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30,గురువారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 37 | Rangareddy | Editor : Yela Purushotham | 30,Thursday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## చింతల్ త్రివేణి విద్యాసంస్థల విజయ దుందుభి

### పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29, నగర నిజం ప్రతినిధి:పదవ తరగతి ఫలితాల్లో చింతల్ బ్రాంచ్ త్రివేణి విద్యాసంస్థలు అద్భుత విజయాన్ని నమోదు చేశాయి. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన బోధన ఫలితంగా ఈ ఘన ఫలితాలు సాధ్యమైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ ఏడాది ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. చరణ్ తామిరి, నిత్యశ్రీ మాదంశెట్టి ఇద్దరూ 581 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, రూప శ్రీ లక్ష్మి నాగ సాయి బుసం 580 మార్కులు సాధించింది. శ్రావణి పి (578), వినీత్ రెడ్డి ఎద్దండి (577), గీతిక బిట్ల, తేజేశ్వర్ కంటే (576), చైతన్య కిశోర్ బల్లి (575), గణేష్ సాయి సాత్విక్ యలక (572) మార్కులతో ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శివ కీర్తన మాట్లాడుతూ, ఇది విద్యార్థుల అంకితభావానికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఫలితాల అనంతరం పాఠశాల ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ వెంకటరావు, సి.ఎస్.ఓ సుబ్బారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారెడ్డి ఆశీస్సులతో... రాగిరి టీంకు గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29, నగరనిజం ప్రతినిధి:మల్లారెడ్డి ; ప్రియ శిష్యులు, ఆత్మీయ సోదరులలో ఒకరైన రాగిరి టీంకు గౌడ్ జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వారి పుట్టినరోజును పురస్కరించుకుని జాలిగం రాకేష్ గారు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.రాగిరి టీంకు గౌడ్ సేవలను, వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ పలువురు మాట్లాడుతూ, ఆయన మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అభిమానులు, మిత్రులు మాట్లాడుతూ---వారి జీవితంలో ఆయురారోగ్యాలు, ఆనందాలు, విజయాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు

### కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు కేశంపేట్ మండల మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. విద్యార్థులు చూపించిన కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొంటూ, వారికి మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులు మరియు నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అభినందనలు. ఈ విజయం విద్యార్థుల భవిష్యత్తు విద్యా ప్రయాణానికి బలమైన పునాది అవుతుందని ఆశిస్తున్నామన్నారు. ఇదే ఉత్సాహంతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.




పశ్చిమ బంగాల్‌లో తుది విడత.. రికార్డు స్థాయిలో 92.47 శాతం పోలింగ్ జరిగింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. బంగాల్‌లో బీజేపీ, అధికార టీఎంసీకి చాలెంజ్ విసురుతున్నది!. కేరళంలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ హోరాహోరీగా ఉన్నాయి. తమిళనాట విజయ్ అధికారంలోకి వచ్చినా ఆశ్చర్యం లేదని కొన్ని సర్వే సంస్థలు పేర్కొన్నాయి.

**తమిళనాట మళ్లీ డీఎంకేకే పీఠం**


### కేరళంలో అనూహ్య ఫలితం?


### అధికార ఎల్డీఎఫ్ కూటమికి షాక్!


### యూడీఎఫ్‌కు పట్టం కట్టే అవకాశం

### అసోంలో మళ్లీ బీజేపీదే అధికారం

న్యూఢిల్లీ: దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ముగిసినా ఇంకా రాజకీయ వేడి తగ్గలేదు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఈ వేడిని మరింత పెంచాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్ పోల్స్ పలు రాష్ట్రాల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని అంచనా వేశాయి. ముఖ్యంగా మొదటినుంచీ చర్చనీయాంశంగా మారిన పశ్చిమ బంగాల్‌లో అధికార పార్టీ టీఎంసీ, ప్రతిపక్ష బీజేపీ మధ్య నువ్వానేనా అన్నట్లు పోరు సా గినట్లు తెలుస్తున్నది. ఆ రాష్ట్రంలో టీఎంసీ అధికారాన్ని నిలబెట్టుకుంటుందని పీపుల్స్ పల్స్, పోల్ ఆఫ్ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేయగా, బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వస్తుందని మాట్రిజ్, పీ మార్క్ అంచనా వేశాయి. ఇక, తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తిరిగి పీఠం దక్కించు కుంటుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి.



# ఎర్రటెండలో పెట్రోల్ కోసం ఎదురు చూపులు







**● యంత్రాలు వేడెక్కుతున్నయంటూ ఇంధనం సరఫరా నిలిపివేత**

**● గత వారం రోజులుగా పెట్రోల్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం**

**మహేశ్వరం ఏప్రిల్ 29, (నగరనిజం) :** మహేశ్వరం మండల కేంద్రంలో పెట్రోల్ కొరత తీవ్రరూపం దాల్చింది. మహేశ్వరం మండల కేంద్రంలో (రెండు హెచ్ పి పంపులు, భారత్,ఒకటి ఇండియన్ ఆయిల్ ఒకటి,) మొత్తం నాలుగు పెట్రోల్ పంపులు ఉన్నప్పటికీ గత మూడు నాలుగు రోజులుగా పెట్రోల్ బంకుల వద్ద ఇంధనం సరఫరా అంతరాయం ఏర్పడడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పెట్రోల్ కోసం ఉదయం నుంచే బంకుల వద్ద భారీగా వాహనాలు చేరుతున్నాయి. సరిపడా ఇంధనం అందుబాటులో లేకపోవడంతో కొందరికి మాత్రమే సరఫరా జరుగుతుండగా, మిగతా వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్న ఇంధనాన్ని సరఫరా చేసే సమయంలో యంత్రాలు వేడెక్కుతున్నాయి అంటూ యాజమాన్యం జవాబు చెబుతుండడం గమనార్హం . ఈ పరిస్థితి ఉద్యోగులకు, అత్యవసర పనుల కోసం వెళ్లే వారికి మరింత ఇబ్బందిని కలిగిస్తోంది. "గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎండలో నిలబడడం చాలా కష్టంగా మారిందని. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, పెట్రోల్ సరఫరాను సక్రమంగా నిర్వహించి వాహనాదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మహేశ్వరం మండల పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు





**● కలెక్టర్ నారాయణ రెడ్డి**

**● అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తొలిరోజు ముగిసిన కమిటీ సమావేశం**

**● జిల్లాలో జర్నలిస్టులకు కార్డుల జారీ చేసే విధానం, అర్హతల తో పాటు పారదర్శకత పై సమావేశంలో సమీక్షించిన కమిటీ**

**● అక్రిడిటేషన్ కార్డుల జారీ, దరఖాస్తుల పరిశీలన కోసం నేడు మరోసారి భేటీ కానున్న కమిటీ**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నగరనిజం ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్,అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి ప్రకటించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలు,విద్యార్హతల తో పాటు పారదర్శకత అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ 2026-28 కార్డుల కు సంబంధించి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చైర్మన్ గా ప్రభుత్వం అక్రిడిటేషన్ కమిటీని ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో చైర్మన్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ మార్గదర్శకాల తోపాటు భవిష్యత్ కార్యాచరణ పై కమిటీ చర్చించింది. 2026-28 సంవత్సరానికి జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం సుమారు 1000 మంది జర్నలిస్టుల వరకు దరఖాస్తు చేసుకున్నారని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డీపీఆర్ఓ బాలేశ్వరి కమిటీకి వివరించారు. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ, కనీస విద్యార్హతలు, పారదర్శకత తదితర అంశాలపై కమిటీ సభ్యులు చైర్మన్ నారాయణ రెడ్డి కి తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమిటీ చైర్మన్, కలెక్టర్ నారాయణ రెడ్డి.... జిల్లాలో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కమిటీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు.

**నేడు మరోసారి భేటీ కానున్న అక్రిడిటేషన్ కమిటీ**

రంగారెడ్డి జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం గురువారం నాడు మరోసారి కమిటీ సమావేశం జరుగుతుందని చైర్మన్ నారాయణరెడ్డి ప్రకటించారు. కమిటీ సభ్యుల అభిప్రాయాల మేరకు గురువారం మధ్యాహ్నం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,అక్రిడిటేషన్ నారాయణరెడ్డి తో పాటు డీపీఆర్ఓ బాలేశ్వరిలను కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చైర్మన్ నారాయణరెడ్డి (జిల్లా కలెక్టర్), డీపీఆర్ఓ (బాలేశ్వరి), కమిటీ సభ్యులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఉప్పరి శేఖర్, అన్నవరపు శేఖర్ బాబు, సయ్యద్ విక్రముల్ల హుసేని, గంజి ప్రదీప్ కుమార్, చిలకమర్రి రాంరెడ్డి, మంచర్ల శ్రీనివాస్, యు శివకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీని విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయం

**● డిమాండ్లకై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**● ఆర్టీసీ కండక్టర్ కందుకూరి ధనరాజ్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) :** ఆర్టీసీ సంస్థ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని ఆర్టీసీ కండక్టర్ కందుకూరి ధనరాజ్ అన్నారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో కార్మికుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజారవాణా వ్యవస్థలో ఆర్టీసీ కీలక భాగమని, అందులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికుల్లో నమ్మకాన్ని పెంచుతుందని, వారి డిమాండ్ల సాధనకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కార్మికుల హక్కుల కోసం కృషి చేసిన ఆర్టీసీ యూనియన్ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమ్మెను శాంతియుతంగా నిర్వహించి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో యూనియన్ నాయకుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం, కార్మిక సంఘాలు పరస్పర సహకారంతో ముందుకు సాగి ఆర్టీసీ సంస్థను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని ఆయన్ కోరారు.

# బాలాజీ నగర్‌లో యువకుడు అదృశ్యం



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: 29 ఏప్రిల్:** జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఒక యువకుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. బజరంగ్ కాలనీకి చెందిన యాప్రాల్ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం, ఆయన చిన్న కుమారుడు యాప్రాల్ తరుణ్ (31) ప్రైవేటు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. తేదీ 26 ఏప్రిల్ ఉదయం 10 గంటల సమయంలో తన పని స్థలానికి వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరిన తరుణ్ తిరిగి ఇంటికి రాలేదు. అతనిని పలుమార్లు సంప్రదించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ ఎటువంటి సమాచారం అందలేదు. అనంతరం ఆనంద్ స్వయంగా పని స్థలానికి వెళ్లి విచారణ చేయగా, ఆ రోజు తరుణ్ విధులకు హాజరుకాలేదని అక్కడి అధికారులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు అతనిని తెలిసిన అన్ని ప్రదేశాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. చివరికి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తరుణ్ ఎత్తు సుమారు ఐదు అడుగులు తొమ్మిది అంగుళాలు, గోధుమ వర్ణం. అదృశ్యమైన సమయంలో బూడిద రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతను తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలడు. ఈ యువకుడి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గిరిజన బాలిక నందిని పెళ్లికి 21 వేల ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు





**● ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నగరనిజం ప్రతినిధి)** పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి నిరుపేద గిరిజన బాలిక నందిని పెళ్లి ఖర్చులకోసం 21000 ఆర్థిక సాయం అందించారు మదనపల్లి సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు. బుధవారం నాడు గిరిజన బాలిక నందిని వివాహ వేడుకకు హాజరైన సర్పంచ్ దంపతులు మౌనిక ఆంజనేయులు పెళ్లికూతురుకు చీర, సారే తో పాటు 21000 కఠినంగా సమర్పించుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామపంచాయతీకి సర్పంచిగా ఎన్నికైన కృష్ణమోని మౌనిక ఆంజనేయులు.... గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు 21 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల హామీగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన మౌనిక ఆంజనేయులు.... ఇచ్చిన హామీకి కట్టుబడి నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం మదనపల్లి గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం రాత్లావత్ లీలాబాయి - మాన్య దంపతుల కూతురు శన్విక పెళ్లి ఖర్చులకోసం 21000 ఆర్థిక సాయంతో పాటు చీర, సారే అందజేసిన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం నాడు మదనపల్లి గ్రామానికి చెందిన మరో గిరిజన కుటుంబం నేనావత్ సాలిబాయి - రెడ్యా దంపతుల కూతురు నందిని వివాహ వేడుకకు హాజరైన సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు పెళ్లికూతురుకు చీర, సారె తో పాటు 21000 ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తాను సర్పంచ్ గా విజయం సాధిస్తే ప్రతి నిరుపేద బాలిక పెళ్లికి 21000 ఆర్థిక సాయం అందిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ప్రకటించారు.

# మెడిసిటి కాలేజీలో ఈగల్ పోలీసుల అవగాహన కార్యక్రమం

**● డ్రగ్స్, సైబర్ మోసాలపై హెచ్చరికలు**



**మేడ్చల్, ఏప్రిల్ 29 (నగరనిజం):** మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ పోలీస్ విభాగం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. సీతారాం నేతృత్వం వహించగా, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. సైదులు, ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస రావు పాల్గొన్నారు. విద్యార్థులకు నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ మరియు మహిళా రక్షణ అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్యపరమైన మరియు సామాజిక సమస్యలను వివరించిన అధికారులు, యువత తప్పు దారిలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయదారులతో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో అపరిచిత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరైన అవగాహనతో ఉంటేనే సైబర్ మోసాలకు బలికాకుండా ఉండగలమని తెలిపారు. మహిళల రక్షణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావిస్తూ, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపాల్ డా. శైలేంద్రతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 30 న యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ 2026




**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్)** యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ & స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో "యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ 2026" కార్యక్రమం ఏప్రిల్ 30, 2026న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం (హాల్ నం. 113)లో ఘనంగా నిర్వహించబడనుంది. దేశంలోని క్రీడా విధానాలు, విద్య, పరిశోధన, సాంకేతికత మరియు ఉపాధి అవకాశాలపై చర్చించేందుకు ఈ సమ్మిట్ ఒక ప్రముఖ వేదికగా నిలుస్తుంది.ఈ సమ్మిట్‌లో పాలసీ మేకర్లు, క్రీడా నిపుణులు, విద్యావేత్తలు, పరిశ్రమ ప్రతినిధులు క్రీడారంగా నిశ్నాతులు మేధావులుపాల్గొని భారత క్రీడారంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ బలమైన క్రీడా వ్యవస్థను నిర్మించడానికి మరియు ప్రత్యేక క్రీడా కేంద్ర అభివృద్ధికి ముఖ్యమైన స్థంభంగా,ాజుూఖ ను తెలంగాణ రాష్ట్రంలో స్థాపించారు.లి రాష్ట్రంలో బలమైన మరియు స్థిరమైన క్రీడా వ్యవస్థను నిర్మించడం.క్రీడా రంగంలో ఉన్నత స్థాయి విద్య మరియు శిక్షణను అందించడం. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం కొరకు ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీ ఆ లక్షణాలను అందుకునే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇది మొట్టమొదటి కార్యక్రమం.

## పది ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ ప్రభంజనం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నంలో శ్రీచైతన్య స్కూల్ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ ఫలితాల సునామీని సృష్టించింది. అత్యధిక మార్కులు సాధించిన చిరంజీవి యం.రిత్విక్ 592/600తో పాటు, 584, 582,581, 580 ఇలా మొత్తం 117 మంది విద్యార్థుల్లో 550 మార్కులు పైబడి మొత్తం 22 మందికి, 500 మార్కులు పైబడి 67 మందికి సాధించడం జరిగింది. ఓవరాల్ యావరేజ్ మార్కులు 509 అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు అందుకు సహకరించిన పేరెంట్స్ కి మేనేజ్మెంట్ తరుపున ఏజీయం పి.వెంకట్ గౌడ్, కోఆర్డినేటర్ డి.రమేష్, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డీన్ కె.ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ యం శ్రావణి, సి-బ్యాచ్ ఇంఛార్జి యస్ శ్రీనివాస్, టెన్త్ ఇంఛార్జి పి.లింగం ఉపాధ్యాయ వర్గం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అద్భుత ఫలితాల సాధనకు తమను ముందుండి నడిపించిన చైర్మన్ మల్లెంపాటి శ్రీదర్, డైరెక్టెస్ శ్రీవిద్య, ఎజియం, కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. పది ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ ప్రభంజనం సృష్టించడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తు లో విధ్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జాబ్ మేళా ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు



**హైద్రాబాద్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్)** నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ డాక్టర్ శోభా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి మార్గాలు దొరకడం సంతోషకరం.ఈ జాబ్ మేళాలో ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్, ఫార్మసీ, పారా మెడికల్ వంటి వివిధ రంగాల నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అప్లై చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇక్కడే ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది. ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడో వెతుక్కునే బదులు, ఇటు యువతకు, అటు కంపెనీలకు ఒకే వేదికపై పరిష్కారం లభించింది.నేటి యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు లేదా పబ్లిక్ సెక్టార్ మీదనే ఆధారపడకుండా, తమ ప్రతిభతో స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ ప్రదాతలుగా మారాలి. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 'స్టార్టప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా' వంటి పథకాలతో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు.మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'ముద్రా యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అపారమైన అవకాశాలు కల్పించింది.ఉద్యోగాల కోసం వేచి చూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి దేశ యువతను ఎదిగేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. డాక్టర్ శోభా ఫౌండేషన్ వారు ఇటువంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మరోసారి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి, దానిని అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు స్పష్టంగా చెప్పారు.

# అక్రమార్కుల అడ్డాగా మున్సిపాలిటీ కార్యాలయం



- **అనుమతులు లేకపోయినా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న భవన నిర్మాణాలు**
- **ప్రభుత్వం ఇచ్చే జీతాలు తక్కువటా...? అందుకే అక్రమ సంపాదన పై అధికారులకు మక్కువటా...?**
- **రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణాలు... ముడుపులకు ముచ్చట పడుతున్న అధికారులు...**
- **అధికారుల కనుసన్నాల్లో సెల్లార్లు కమర్షియల్ బహుళ అంతస్తుల భవనాలు**
- **బోర్డులు నాటిన భూముల్లో భారీ భవనాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**
- **మున్సిపల్ నిబంధనలు ఏటిలో కలుస్తున్నాయని స్థానికుల మండిపాటు**
- **గృహ నిర్మాణాల రద్దు కారణంగా మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండి**
- **బాధ్యతలు మరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**
- **దొడ్డి దారిన కోట్లు దండుకుంటున్న అధికారుల ఆస్తులపై దర్యాప్తు చేపట్టాలని విన్నపాలు**

**నగర నిజం న్యూస్ . తేదీ 29. ఏప్రిల్:** జవహర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం అక్రమార్కుల అడ్డగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ నిబంధనలను ఉల్లంఘించి రోడ్ల స్థలాలను ఆక్రమిస్తూ ప్రధాన రహదారులపై భారీ సెల్లార్ లు బహుళ అంతస్తుల కమర్షియల్ భవన నిర్మాణాలు కొనసాగిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని చోద్యం వహిస్తు మున్సిపాలిటీ నిబంధనలకు విఘాతం కల్పిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు భవిష్యత్తు తరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నగరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పురపాలక నిబంధనల ప్రకారం ఒక ప్లాట్ లో నిర్మాణం చేపట్టాలంటే గోడ సరిహద్దు నుండి కొంత స్థలాన్ని వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాలి అనే నిబంధనలను ఏమాత్రం జవహర్ నగరం పురపాలక సంఘం అధికారులు పాటించక పోవడమే కాకుండా ఏకంగా ఇరువైపులా రోడ్లను ఆక్రమిస్తూ భారీ వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగే విధంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ పలుచోట్ల మూడు నాలుగు అంతస్తులు సెల్లార్ల



తో కూడిన కమర్షియల్ భవన నిర్మాణాలు వ్యదేచ్చగా జరుగుతున్నప్పటికీ చీమకుట్టినంత చలనం లేకుండా స్థానికుల నుండి వస్తున్న ఫిర్యాదులను ఏమాత్రం లెక్క చేయకుండా విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తు జవహర్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు బగ్గుమంటున్నారు

### దొడ్డిదారిన దోపిడీకి పాల్పడుతున్న అధికారులను విధుల నుండి తొలగించాలి

జవహర్ నగర్ ప్రాంతంలో గృహ నిర్మాణాలకు అనుమతులు లేకపోవడం అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడేందుకు సులువైన మార్గం అయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ఆరు సంవత్సరాల నుండి గృహ నిర్మాణాలకు అనుమతులు లేవంటూ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామంటూ తొలుత నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి తెరచాటుగా భవన నిర్మాణం పనులు సాఫీగా కొనసాగాలంటే గ్రౌండ్ ఫ్లోర్ భవన నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు మొదటి అంతస్తు నిర్మాణానికి ఒక లక్ష యాభై వేలు రెండవ అంతస్తుల నిర్మాణానికి రెండు లక్షలు అంతకుమించి మునిసిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మించే బహుళ అంతస్తుల నిర్మాణాలు సెల్లార్లతో కూడిన కమర్షియల్ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు పెద్ద మొత్తంలో ఒప్పందం చేసుకుంటూ అంతా మా ఇష్టం మేమే రాజులం మేమే మంత్రులం అన్నట్లుగా అనుమతులు లేని భవన నిర్మాణాల తతంగాన్ని కొనసాగిస్తూ అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు అధికారులు ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా బాధ్యతయుతంగా విధులు నిర్వహించిన యెడల గృహ నిర్మాణాలకు అనుమతులు లేకుండా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వందలాదిగా భవన నిర్మాణాల తతంగం ఏలా కొనసాగుతుందని అనుమతులు లేకుండా నిర్మించే భవన నిర్మాణాలను అరికట్టేందుకు అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూడకపోవడం లో ఆంతర్యం ఏమిటీ...? అని ప్రశ్నిస్తున్నారు అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడుతున్నారు అనడానికి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ భవన నిర్మాణాలు నిలువెత్తు నిదర్శనం కాదా...? అని నిలదీస్తున్నారు

### జిల్లా కలెక్టర్ జిహెచ్ఎంసి అధికారులు దృష్టి సారించాలి అధికారుల అక్రమాస్తులపై దర్యాప్తు జరిపించాలి



ప్రభుత్వం ఇచ్చే జీతాల కన్నా అక్రమ మార్గంలో వచ్చే అధిక సంపాదనకు ఆసక్తి చూపుతూ అధికారులు మున్సిపల్ నిబంధనలు ఏ మాత్రం పాటించకుండా స్థానికుల ఫిర్యాదులను లెక్కచేయకుండా అనుమతులు లేకుండా నిర్మాణం అవుతున్న భవన నిర్మాణాలను అరికట్టేందుకు ఏ మాత్రం సుముఖత చూపకుండా వందలాదిగా వెలుస్తున్న అనుమతులు లేని భవన నిర్మాణాలను ప్రోత్సహిస్తూ విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపించి అధికారుల తీరు పై స్థానికల నుండి వెలువడుతున్న ఆరోపణలు నిజమని రుజువైన యెడల విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరించి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావిచ్చినందుకు అధికారులను పూర్తి బాధ్యులను చేస్తూ తగు చర్యలు తీసుకొని ఆరు సంవత్సరాల వ్యవధిలో అక్రమ మార్గంలో దోపిడి చేసిన అక్రమ ఆస్తులపై సోదాలు నిర్వహించి అక్రమ ఆస్తులను జప్తు చేసి జవహర్ నగర్ లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణమైన గృహ నిర్మాణాలపై చర్యలు తీసుకొని గృహ నిర్మాణాలకు పూర్తి అనుమతులు లభించే సదవకాశాన్ని



# తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల SSC ఫలితాల్లో ప్రభంజనం

- **మెదక్ జిల్లాలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులు**
- **100% ఉత్తీర్ణతతో మరోసారి ప్రతిభ చాటిన పాఠశాల**




**మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్** :మెదక్ జిల్లా తూప్రాన్‌లోని శ్రీ చైతన్య పాఠశాల పదవ తరగతి (రూజ) ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోనే మొదటి మరియు రెండవ ర్యాంకులను సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి ఎం. అద్వైత 600లో 588 మార్కులు సాధించి మొదటి ర్యాంక్ దక్కించుకోగా, వి. రుషిక్ 600లో 585 మార్కులు సాధించి రెండవ ర్యాంక్ సాధించారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ విజయంపై కొంపల్లి జోన్-1 ఏజీఎం జి.వి. రమణారావు గారు విద్యార్థులను అభినందించారు.జోనల్ కోఆర్డినేటర్ రవి, అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేష్ పాల్గొని విజేతలను శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ,"విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజ యాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధిస్తాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోలు.

- **పక్కగా జనగణన జరగాలి.**
- **జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ బ్యూరో: నగర నిజం : తేదీ 29-4-2026** పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తూప్రాన్ గీతా స్కూల్‌కు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలు












● **500కి పైగా మార్కులు సాధించిన 106 మంది విద్యార్థులు-టాపర్స్ జాబితా విడుదల**

**మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్, ఏప్రిల్ 29:** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థులు భారీగా మంచి మార్కులు సాధిస్తూ ప్రతిష్టాత్మక ఫలితాలను నమోదు చేశారు. ఈ ఫలితాల్లో కొమిడాల సాయిచరణ్ రెడ్డి 575 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. పి. రాజేష్, టి. శ్రీజ ఇద్దరూ 574 మార్కులతో రెండో స్థానాన్ని సాధించారు. వి. భవ్య, జి. సుధామహి, ఏ. చరణ్ తలా 571 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారు. అలాగే జి. వరుణ్ (569), కే. విఘ్నేశ్ (568), జి. స్ఫూర్తి (568) కూడా మంచి మార్కులు సాధించి ప్రతిభ చూపించారు. మొత్తం 106 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, భరత్, డాక్టర్ మౌనిక, ప్రిన్సిపాల్ అరుణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.











## కార్పొరేట్ విద్యాసంస్థల ఆధిపత్యంపై మాల మహానాడు తీవ్ర విమర్శలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నగర నిజం ప్రతినిధి):** తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కార్పొరేట్ విద్యాసంస్థల ప్రభావం రోజురోజుకు పెరుగుతోందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ప్రభావంలో పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న ప్రతిభావం తులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం విఫలమైందని, మరోవైపు కోట్ల రూపాయల లావాదేవీలతో కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఇస్తోందని విమర్శించారు. దీని వల్ల పేద, మధ్యతరగతి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా దూరమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డీమ్డ్ యూనివర్సిటీ హోదాలో ఉన్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు పూర్తి స్థాయి యూనివర్సిటీ హోదా కల్పించడం కూడా విద్యను వ్యాపారంగా మార్చే చర్యలో భాగమని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాలు గ్రామీణ, పట్టణ పేద ప్రజల పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘాల పనితీరుపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, శాశ్వత భవనాలు, విద్యార్థులకు అవసరమైన బాత్రూములు వంటి అంశాల కోసం ఎప్పుడూ ఉద్యమాలు చేయలేదని, కానీ ట్రాన్స్ఫర్లు, ప్రమోషన్లు, జీతాల పెంపు కోసం మాత్రమే నిరసనలు చేపట్టారని విమర్శించారు. బోధనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని తొలగించి కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు




**బెంగాల్ ఏప్రిల్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )**బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఇంకా క్యూలైన్లలో అనేక మంది ఓటర్లు నిల్చున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది. కలకత్తా, హౌడా, హుగ్లీ, ఉత్తర, దక్షిణ 24పరగణా వంటి కీలక జిల్లాల్లోని 142 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్ కోసం 41 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికలసంఘం సిద్ధం చేసింది. ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష నిఘా పెట్టనున్నట్లు ఈసీ తెలిపింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హింస జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఈసీ భద్రత కట్టుదిట్టం చేసింది. మే 4న బంగాల్‌తోపాటు అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు.

## చింతల్ త్రివేణి విద్యాసంస్థల విజయ దుందుభి

● SSC ఫలితాల్లో ప్రభంజనం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29, నగర నిజం ప్రతినిధి:**పదవ తరగతి (రూజ) ఫలితాల్లో చింతల్ బ్రాంచ్ త్రివేణి విద్యాసంస్థలు అద్భుత విజయాన్ని నమోదు చేశాయి. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన బోధన ఫలితంగా ఈ ఘన ఫలితాలు సాధ్యమైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ ఏడాది ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. చరణ్ తామిరి, నిత్యశ్రీ మాదంశెట్టి ఇద్దరూ 581 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, రూప శ్రీ లక్ష్మి నాగ సాయి బుసం 580 మార్కులు సాధించింది. శ్రావణి పి (578), వినీత్ రెడ్డి ఎద్దండి (577), గీతిక బిట్ల, తేజేశ్వర్ కంటే (576), చైతన్య కిశోర్ బల్లి (575), గణేష్ సాయి సాత్విక్ యలక (572) మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శివ కీర్తన మాట్లాడుతూ, ఇది విద్యార్థుల అంకితభావానికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫలితాల అనంతరం పాఠశాల ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ వెంకటరావు, సి.ఎస్.ఓ సుబ్బారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతమందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దారో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి

● **మాజీమంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి**




**మహేశ్వరం ఎప్రిల్ 29 ,(నగర నిజం) :** కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తుందని ఎంతమందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని మాజీమంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం కందుకూరు మండల పరిధిలో వివిధ గ్రామాలలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు ఏ ఒక్కటి అమలుపరచకుండా మహిళలను కించపరిచిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి కుంటపడిందని ఆమె ఎద్దేవా చేశారు. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంఆర్ఓ గోపాల్, ఎంపీడీవో సరిత, కందుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్. పులిమామిడి సర్పంచ్ ఎంబడి రమేష్ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఇందిరా దేవేందర్, మేఘనాథ్ రెడ్డి, కాసుల రామకృష్ణారెడ్డి, గుయ్యని సామయ్య, ఆనేగౌని దామోదర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## హృదయ శ్వాస పునరుద్ధరణపై అవగాహన

● **లిల్లీ మేరి**



**కొడంగల్ ఏప్రిల్ 29 (నగరనిజం న్యూస్)::** సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంను బుధవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరి కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సి. పి. ఆర్) పై మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా లక్షమందిలో 4,280 మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో మరణిస్తున్నారని, వీటి శాతాన్ని తగ్గించేందుకు సిపిఆర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లిల్లీ మేరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరి మాట్లాడుతూ హఠాత్తుగా కుప్పకూలటం, అపస్మారక స్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతిలో నొప్పి తదితర లక్షణాలు గుండెపోటుకు దారితీస్తాయని, సడన్ కార్డియాక్ అరెస్టుకు గురైతే రెండు చేతులతో సిపిఆర్ ప్రక్రియ చేపట్టి బతికించవచ్చన్నారు. బలముగా, వేగముగా చాతి మధ్యలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఐదు సెంటీమీటర్ల లోతులో మర్దన చేయడాని సిపిఆర్ అంటారన్నారు. ఆకస్మికంగా వచ్చే కార్డియాక్ అరెస్టుతో రాష్ట్రంలో ఏడాదికి 24 వేల మంది ప్రాణాలు కోల్పోతు న్నారని, కార్డియాక్ అనేది సమయము, సందర్భము, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఎవరికైనా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చే ప్రమాదం ఉందని ప్రిన్సిపల్ హెచ్చరించారు. అయితే సకాలంలో సిపిఆర్ చేయటం వల్ల వీరి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుంది సూచించా రు. సడన్ కార్డియాక్ అరెస్టు, హార్ట్ స్ట్రోక్లు పెరుగుతున్నాయని కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతున్నారని ప్రిన్సిపల్ గుర్తు చేశారు. అయితే సిపిఆర్ చేయటం వల్ల చనిపోయే వారి సంఖ్యను తగ్గించే అవకాశం ఉందని లిల్లీ మేరి వివరించారు. ప్రస్తుతం కార్డియాక్ అరెస్టు అయిన ప్రతి పదిమందిలో ఒకరు మాత్రమే బ్రతుకుతున్నారని, సిపిఆర్ సకాలంలో చేస్తే కనీసం ఐదుగురిని బ్రతికించుకునే అవకాశం ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నాయని లిల్లీ మేరి ఉదహరించారు. అనుకోని ప్రమాదాలు, దుర్ఘటన జరిగినప్పుడు మనిషి సైకలాజికల్ షాక్ కి గురవుతాడని, ఈ సమయంలో హృదయ స్పందనలో తేడా వస్తుందని, గుండెలయ తప్పి ఆగిపోతుం దని, అలాంటి సమయంలో మనిషి స్పందించడని, శ్వాస ఆగిపోతుందని, ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శాసన అందించడం వల్ల గుండె, ఊపిరితిత్తులు తిరిగి పెంచేస్తాయని దీన్నే సిపిఆర్ అంటారని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరి తెలిపారు. దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అని అంటారని లిల్లీ మేరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





● **ఎస్సై బాలరాజు**

● **మదనపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన సదస్సు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నగరనిజం ప్రతినిధి)** దిన దినానికి అధికమవుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ ఎస్సై లు బాలరాజు, వనజ హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానం దినదినానికి విస్తరిస్తుండడంతో సైబర్ నేరగాళ్ళు రెచ్చిపోతున్నారని, అమాయక ప్రజలు వీరి ఉచ్చు లో పడి మోసాలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి బుధవారంనాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామపంచాయతీ వద్ద స్థానిక సర్పంచ్ కృష్ణ మౌని మౌనిక ఆంజనేయులు ఆధ్వర్యంలో శంషాబాద్ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ ఎస్సై బాలరాజు తోపాటు మరో ఎస్ఐ వనజ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలపై ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఎస్సైలు బాలరాజ్, వనజ తెలిపారు. ప్రధానంగా మొబైల్ ఫోన్లకు, మెయిల్ ఐడి లకు గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులను ఓపెన్ చేయరాదని వారు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల మాయలో పడితే బ్యాంకు ఖాతాలు గుల్ల చేసేస్తారని ఎస్సైలు బాలరాజ్, వనజ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు కచ్చితంగా సైబర్ నేరాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, ఓటిపి, తదితర వ్యక్తిగత విషయాలను అడిగితే ఎవరికీ చెప్పొద్దని ఎస్సైలు బాలరాజ్, వనజ హెచ్చరించారు. ఇటీవల కాలంలో చాలామంది సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడి మోసాలకు గురవుతున్నారని వారు వెల్లడించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి శంషాబాద్ పోలీసులు తీసుకుంటున్న చర్యలపై స్థానిక సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ హెచ్చరించారు. సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సైలు బాలరాజ్, వనజ ను సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు, వార్డు సభ్యులు పవిత రాజు సింగ్, గోపాల్, నవీన్, కృష్ణ, దేవేందర్, సోమ్లా నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేటి నుంచి పోచారంలో

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**నాలుగు రోజుల పాటు జరగనున్న జాతర ఉత్సవాలు**
**పోచారంలో 500 ఏళ్ల ప్రాచీన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం**
**భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి**
**నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు**
**పునరుద్ధరణతో కొత్త చరిత్ర రాసుకుంటున్న ఆధ్యాత్మిక క్షేత్రం**
**ప్రతియేటా వైభవంగా కళ్యాణ మహోత్సవం, బ్రహ్మోత్సవాలు**
**విద్యుత్ దీపాలతో ముస్తాబైన నరసింహ స్వామి ఆలయ ప్రాంగణం**
**వివిధ గ్రామాల నుండి, మారుమూల ప్రాంతాల నుండి తరలిరానున్న భక్తులు**
**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వహకులు**
**భక్తులు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలంలోని చిన్న గ్రామం పోచారం ఇప్పుడు ఒక మహత్తర ఆధ్యాత్మిక పునర్జన్మకు సాక్ష్యం అవుతోంది. సుమారు 500 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, గత కొన్ని దశాబ్దాలుగా నిర్లక్ష్యం పాలై ఉన్నా, తాజాగా జరుగుతున్న పునరుద్ధరణ పనులతో మరోమారు పూర్వ వైభవాన్ని తిరిగి పొందుతోంది. 16వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. చరిత్ర ప్రకారం ఈ దేవాలయం 16వ శతాబ్దంలో కొండవీటి పాలకుల కాలంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఆలయంలోని గర్భగుడి, ఏకశిలా నరసింహ విగ్రహం, దానికి అనుసంధానం అయిన లక్ష్మీ అమ్మవారి ప్రతిమ, శిల్పలు సమకాలీన దేవాలయాలకంటే భిన్నమైన ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. ఆలయం చుట్టూ ఉన్న ప్రకారాలు, పురాతన ద్వారాలు, రాతి పలకలు ఈ క్షేత్రానికి ఉన్న ప్రాచీనతను తెలియజేస్తున్నాయి. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పోచారం గ్రామస్తులు ఆలయంలో పూజలు ఆచరిస్తున్నారు.

### నిర్లక్ష్యం నుంచి నూతన వైభవం వరకు

గత కొన్నేళ్లుగా సంరక్షణ లోపంతో గుట్టపై ఉన్న ఆలయం కొంతవరకు పాడైపోయినది. వేళ్ళ మొక్కలు, పాత రాళ్ల కూలిపోయిన భాగాలు, పగుళ్లతో ఆలయం పూర్వ వైభవం కోల్పోయింది. ఈ పరిస్థితిని గమనించిన పోచారం గ్రామంలోని యువత, పెద్దలు కలిసి ఆలయ



పునరుద్ధరణకు కట్టుబడ్డారు. గ్రామస్థుల కృషి, దాతల సహకారం, ధర్మకర్తల కమిటీ పట్టుదలతో పనులు వేగంగా రూపుదిద్దుకున్నాయి.
గుట్టపైనున్న ఆలయాన్ని గ్రామస్థులు సహకారంతో పునర్నిర్మాణం చేసి ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేశారు.

### పోచారం---ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా

పునర్వైభవంతో వెలుగొందుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లాలో కొత్త ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనికి సంబంధించి రహదారి మెరుగుదల, మరిన్ని సౌకర్యాలు, పార్కింగ్ స్థలం, ఆలయం చుట్టూ సుందరీకరణ వంటి ప్రణాళికలను ఆలయ కమిటీ ఇప్పటికే సిద్ధం చేస్తోంది. మండలంలోని పలు హైవేలకు సమీపంగా ఉండడం వల్ల మరిన్ని భక్తులు రాబోవచ్చని కమిటీ భావిస్తోంది.

### గ్రామ ఆత్మను నిలబెట్టే ఆలయం

పోచారం గ్రామంలో ఏ కార్యక్రమమైనా, ఏ తీరరి నిర్ణయమైనా ఈ ఆలయం సాక్షిగా జరుగుతుందని స్థానికులు అంటున్నారు. అష్టదిక్పాలకుల ఆశీస్సులతో గ్రామానికి శాంతి, ఐకమత్యం, ధైర్యాన్ని ఇచ్చే క్షేత్రంగా ఈ ఆలయం నిలుస్తోంది. భవిష్యత్తులో విశాల ప్రణాళికల ద్వారా ఆలయ అభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో త్వరలో మరిన్ని పనులు చేపట్టనున్నారు. ఈ చర్యలు పూర్తయితే పోచారం ఆలయం జిల్లాలోనే ప్రముఖ క్షేత్రంగా నిలుస్తుందని గ్రామస్థులు విశ్వసిస్తున్నారు.

### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు 30 తారీఖు నుండి మే 4 వరకు నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. 30న మొదటి రోజు గురువారం వైశాఖశుద్ధ చతుర్దశి ఉదయం 8 గంటలకు విశ్వక్సేనా ఆరాధన, పుణ్యావాచకం, రక్షాభందనం, అంకురార్పణ, ద్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, అష్టోత్తర శత కలాభిషేకం, ఆశీర్వచనం, తీర్థప్రసాద గోష్టి, 1న శుక్రవారం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, 2న శనివారం సుధర్శనహవనం, మహాపూర్ణహుతి, ఉద్వాసన, రాత్రి 8 గంటలకు భక్త ప్రహ్లాదధి, వీధి నాటకం, 3న ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, వివిధ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆయన కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు వంగీపురం కృష్ణమాచార్యులు, తెలిపారు.

### ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
### పోచారం సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్



**పోచారం గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్**

పోచారం లో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు వివిధ గ్రామాల నుంచి, మారుమూల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశాం. జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, వైద్యసేవలు, పార్కింగ్, తదితర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేశాం. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలి. జాతరకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### కోరిన కోర్కెలు తీర్చే మహాపుణ్యక్షేత్రంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం
### ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్



**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్**


కోరిన కోర్కెలు తీర్చే మహాపుణ్యక్షేత్రంగా పోచారంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రంగారెడ్డి జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. నాలుగు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కృపకు పాత్రులు కావాలి. పోచారం సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో, ఆలయ కమిటీ సభ్యులతో భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లను పూర్తి చేశాం. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మహాక్షేత్రం విద్యుత్ దీపాలతో కిటకిటలాడుతోంది. రానున్న రోజుల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

# ప్రభుత్వ పాఠశాల ప్రతిభను చాటిన అల్లిపూర్ విద్యార్థులు



రాయికల్ ఏప్రిల్ 29 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజయ కేతనం ఎగురవేశారు. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన 64 మంది విద్యార్థుల్లో 64 మంది ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు 100 శాతం ఫలితాలను అందించారు.పాఠశాల విద్యార్థిని పెండం హర్షిత 532 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన బోధన అందుతుందనే విషయాన్ని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రతి విద్యార్థి కృషికి తగిన ఫలితం దక్కిందని తెలిపారు.గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, అల్లిపూర్ పాఠశాల పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టిన విద్యార్థులకు, వారికి తోడ్పడిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనమైన సంస్కృతికి చిహ్నాం త్రికూటాలయం



రాయికల్ ఏప్రిల్ 29 (నగర నిజం) మన ఘనమైన చరిత్ర సంస్కృతికి చిహ్నంగా రాయికల్ పట్టణంలోని త్రికూటాలయం నిలుస్తుందని అభయహిందూసేన ఫౌండర్ ఆధ్యాత్మిక వేత్త రాధా మనోహర్ దాస్ అన్నారు.హిందూసమ్మేళనం లో భాగంగా రాయికల్ వచ్చిన ఆయన స్థానిక గుడికోట ను సందర్శించి.పూజలు చేసి,ఆలయ వైభవాన్ని ప్రశంసించారు.ఆలయ చరిత్ర ను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1305 లోనే ఇంత గొప్ప కట్టడాన్ని నిర్మించిన మన పూర్వీకులు ధన్యులని అన్నారు. ఆయనను ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్ ఆలయ అర్చకులు యం.సతీష్ శర్మ, ఎలగందుల రమేష్, దాసరి గంగాధర్, చెరుకు మహేశ్వర శర్మ తదితరులు ఘనంగా సన్మానించారు

# రోడ్ మరమ్మతులు చేయండి



జగిత్యాల్ ఏప్రిల్ 29 (నగర నిజం) జగిత్యాల మండలం గుల్లకోట గ్రామం లో జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారి నుండి గుల్లకోట జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్ళే రహదారి దాదాపు రెండు కిలోమీటర్ల మేర పూర్తి శిథిలావస్థకు చేరుకుంది.గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్ మరమ్మతులు చేయకపోవడం వల్ల గుల్లకోట, నుండి పెంబట్లకోనాపూర్ , అల్లీపూర్ ఆలురూ రాయికల్ వెళ్ళే ప్రయాణీకులు పలు ఇబ్బందులు పడుతున్నారు ఈ రహదారి ని బాగు చేయాలని ప్రజలు, స్థానిక నాయకులు కోరుతున్నారు.

# కొండగట్టుకు పాదయాత్ర బయలుదేరిన ప్రజ్ఞాపూర్ హనుమాన్ భక్తులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్,28,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ హనుమాన్ భక్తులు శ్రీ పార్తేశ్వర దేవాలయం నుండి భక్తి శ్రద్ధలతో పాదయాత్ర మొదలుకొని ప్రజ్ఞాపూర్ గణపతి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం కొండగట్టు దేవాలయానికి పాదయాత్ర చేపట్టడానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. హనుమాన్ స్వామి యొక్క ఆశీర్వాదం, కృప,గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలు సకాలంలో కలిగి ఉండాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ హనుమాన్ భక్త సంగం పాల్గొనడం జరిగింది.

# చెత్త సేకరణ వాహనాలను వెంటనే మరమ్మతు చేయాలి

**టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఏప్రిల్,28,(నగర నిజం): మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని నిరుపయోగంగా ఉన్నాయి వాటిని కొంత మంది కౌన్సిలర్స్ తో కలిసి పరిశీలించిన టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని చిన్న చిన్న రిపేర్లకు పరిమితమయ్యాయని వాటిని వెంటనే మరమ్మతు చేసి వాడుకలోకి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీలో అక్కరకు రాని వాటికి ఖర్చులు ఏదేచ్ఛగా చేస్తూ నిత్యం అవసరం ఉండేవాటిని పక్కన పెట్టడం భావ్యం కాదని మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కాముని మురళి, రొట్టెల శ్రీనివాస్,నాయకులు మన్నె వెంకటేశం, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 575 మార్కులతో రాయికల్ మండల్ టాపర్‌గా ప్రగతి విద్యార్థిని




రాయికల్ ఏప్రిల్ 29 (నగర నిజంవిడుదలైన గూజ-2026 పదోతరగతి ఫలితాల్లో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఫలితాలు విడుదల కాగా, ప్రగతి పాఠశాలకు చెందిన ఓ విద్యార్థిని చిలుక సహస్ర 575 మార్కులు సాధించి రాయికల్ మండల్ టాపర్‌గా నిలిచింది. అల్ల కొండ సాయిరాం 572 మార్కులు, బిట్ల శ్రావ్య 571 మార్కులు, బందారపు హాశ్విక 570 మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు.అదేవిధంగా 550కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది ఉండగా, 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 63 మంది ఉన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బాలే శేఖర్ తెలిపారు. విద్యార్థుల ఈ విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# వివేకవర్ధిని హై స్కూల్ పదో ఫలితాల్లో

## ఘన విజయం

## 100% ఉత్తీర్ణత

రాయికల్ ఏప్రిల్ 29 (నగర నిజం)వివేకవర్ధిని హైస్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. మొత్తం 59 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం పాస్ శాతం సాధించారు.ఈ ఫలితాల్లో ఎస్. మనోగ్న్య 567/600 మార్కులతో ప్రథమ స్థానం, బి. రక్షిత 564/600 మార్కులతో ద్వితీయ స్థానం, కె. మన్విత్ 562/600 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.అలాగే 6 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు, 11 మంది 540కు పైగా మార్కులు, 32 మంది 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు.

# నారాయణ స్కూల్ ఎస్.ఎస్.సి ఫలితాల్లో 591 మార్కులతో ప్రభంజనం





ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 29,ఖమ్మం : మమతా రోడ్ నారాయణ స్కూల్ మరోసారి తన విద్యా ప్రాభవాన్ని చాటుతూ ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు 2026లో అద్భుత ఫలితాలు సాధించింది . ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో తమ సత్తా చాటారు . ముఖ్యంగా విద్యార్థిని కమ్మంపాటి లాస్య శ్రీ (హాల్ టికెట్ నం:2631119514) 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది . ఆమెతో పాటు పిట్టల కృష్ణ సాయి కౌశిక్ 585/600 మార్కులతో నీలం సాయి రుతిక 583/600 మార్కులతో మరియు ఏటుకూరి ప్రేమ్ కౌశిక్ 582/600 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు . పాఠశాలలోని మొత్తం 29 మంది విద్యార్థుల్లో 25 మంది 500 పైగా మార్కులు సాధించడం విశేషం . అలాగే 11 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు . ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఏజీఎం , ఆర్ ఐ , ప్రిన్సిపాల్ , కోఆర్డినేటర్లు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు . విద్యార్థుల కృషి , క్రమశిక్షణ , పట్టుదల మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు కొనియాడారు . భవిష్యత్తులో కూడా నారాయణ స్కూల్ ఖమ్మం ఇలాగే మరెన్నో విజయాలను సాధిస్తుందని యాజమాన్యం ధీమా వ్యక్తం చేసింది .

# తెలంగాణ జన సమితి ఘనంగా నాలుగో ఆవిర్భావ దినోత్సవం



ఖమ్మం :(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 29, నేలకొండపల్లి కేంద్రంలో తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో తెలంగాణ జన సమితిని విస్తరించేందుకు మండల, గ్రామ స్థాయి నాయకత్వం కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు.మే 12న హైదరాబాద్‌లో జరగనున్న పార్టీ ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలపడుతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరవదని, వారి సేవలను గుర్తిస్తూ వారికి అండగా నిలుస్తుందని మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందటి వెంకటేశ్వర్లు, తీగ రాములు, అమ్మటు వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ఖమ్మంలో చలివేంద్రం ప్రారంభించిన కమర్తపు మురళి ప్రజలకు సేవే లక్ష్యం





ఖమ్మం : (నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 29,ఖమ్మం నగరంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఆర్ట్ లివింగ్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చలివేంద్రాల కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ఘనంగా ప్రారంభమైంది . ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ల సంయుక్త సహకారంతో ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ పరిధిలో ముత్యాలమ్మ గుడి సెంటర్ మరియు బొనకలు క్రాస్ రోడ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయబడింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 24వ డివిజన్ కార్పొరేటర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపుమురళి చలివేంద్రాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ గౌస్ , ఖమ్మం డిసిసి కార్పొరేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు, సురపానేని సురేష్ , గొలి రామారావు , పొలురి నాగార్జున , షేక్ లాల్ పాల్గొన్నారు . అలాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వాలంటీర్స్ తరఫున శ్రీ పిల్లలమరి వెంకటేశ్వర్లు , శ్రీ నారాయణరావు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ కమర్తపుమురళి మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు . నిర్వాహకులు మాట్లాడుతూ తీవ్ర వేడి సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు , మజ్జిగ వంటి పానీయాలు అందించడం ద్వారా ఉపశమనం కల్పించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు . భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు . ప్రజలకు సేవ చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం మా ముఖ్య సంకల్పం అని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# రాయికల్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ విద్యార్థుల ఘనవిజయం



రాయికల్ ఏప్రిల్ 29 (నగర నిజం) జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. బి. తేజస్విని 600 మార్కులకు 561 మార్కులు సాధించగా, ఎన్. అశ్విని 557 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.500 కు పైగా 21 మంది ,400 కు పైగా 21 మంది , 350 కు పైగా 8 మంది మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పొన్నం రమేష్ , ఎంఈఓ శ్రీపతి రాఘవులు విద్యార్థి ను లను అభినందించారు. మరియు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు విద్యార్థినులను అభినందించారు.

# హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్

## 30 రోజుల శిబిరంలో 66 మంది విద్యార్థులకు శిక్షణ







హయత్‌నగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్ విజయవంతంగా పూర్తైంది. పరిసర ప్రాంతాల విద్యార్థినీ, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ 30 రోజుల శిబిరంలో వాలీబాల్ ప్రాథమిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్ వ్యాయామాలు నేర్పించారు. మొత్తం 66 మంది విద్యార్థులు శిక్షణ పొందినట్లు "ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు" తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన 'మారథాన్ రన్నర్ నలిని మోహన్ అంబటి,' క్రీడాకారులకు శారీరక దారుఢ్యం, సరైన ఆహారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారథాన్‌లో పాల్గొన్న తన అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులు ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. "విశిష్ట అతిథి, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కిరణ్ రెడ్డి" మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమని అన్నారు. క్రమశిక్షణతో సాధన చేస్తే ప్రతి ఒక్కరూ విజయాన్ని అందుకుంటారని చెప్పారు. "ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత" మాట్లాడుతూ, శిబిరం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి, సమయపాలన వంటి విలువలు పెంపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నరసింహ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, బీబీఏ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ దుర్గాప్రసాద్, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతి నాయుడు, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ యాదగిరి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తదితరులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

### విద్యార్థి సాయి హర్షిత్ మాట్లాడుతూ...



ఈ కోచింగ్ లో సర్వ్, పాస్, స్మాష్ వంటి నైపుణ్యాలను ఒక్కొక్కటి విడిగా వివరించి ప్రాక్టీస్ చేయించారు. ప్రతిరోజూ వార్మప్, ఫిట్‌నెస్ ట్రైనింగ్‌తో మా స్టామినా పెరుగుతోంది. మా కోచ్‌లు ప్రతి ఒక్కరినీ గమనిస్తూ, తప్పులు సరిదిద్దుతూ వ్యక్తిగతంగా మార్గనిర్దేశం చేశారు "ఈ శిక్షణ వల్ల మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. టీమ్‌గా ఎలా ఆడాలో, క్రమశిక్షణతో ఎలా ప్రాక్టీస్ చేయాలో నేర్చుకున్నాం. ఈ శిబిరం ద్వారా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే దిశగా మమ్మల్ని తయారు చేసిన కాలేజ్ యజమాన్యానికి, మా ఫిట్నెస్ డైరెక్టర్ కి ధన్యవాదాలు అని తెలిపారు.

### విద్యార్థి రాజు మాట్లాడుతూ...



"30 రోజుల వాలీబాల్ శిక్షణ కార్యక్రమం చాలా బాగుంది .ఈ శిక్షణ ద్వారా క్రమశిక్షణతో ఎలా ఆడాలో నేర్చుకున్నాం. కోచ్‌లు మాకు బేసిక్స్ నుండి నేర్పిస్తూ, ఫిట్‌నెస్, టీమ్‌వర్క్ రోజూ చేయిస్తున్నారు. "ఈ శిబిరం వల్ల మాలో ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్తులో జిల్లాస్థాయిలో మంచి క్రీడాకారులుగా ఎదగడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు.

# బలిజగూడలో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమం

## గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్



అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 29 (నగర నిజం) బలిజగూడ గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమం "గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్" అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14--18 సంవత్సరాల లోపు బాలికలకు టీనేజ్ గర్భధారణ నివారణ, ఎలోప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన వంటి అంశాలపై నిపుణులు వివరణ ఇచ్చారు. బాలికలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి సరైన మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ సంఘాల నాయకులు, వివోఏ లు మరియు బాలికలు పాల్గొన్నారు.

# నాగోల్‌లో చలివేంద్రాల ఏర్పాటు -ప్రజలకు ఉపశమనం

**పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు నాగోల్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. "భారస పార్టీ యువ నాయకుడు పోచంపల్లి రాజేందర్ రెడ్డి" ఆధ్వర్యంలో సాయినగర్, జైపూరి కాలనీ, ఆనంద్ నగర్ చౌరస్తా మరియు నాగోల్ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్మికులు, రోడ్లపై పనిచేసే వారు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చలివేంద్రాల వద్ద చల్లని నీరు, మజ్జిగ వంటి పానీయాలను ఉచితంగా అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా రోజుకు వందలాది మంది లబ్ధి పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. వేసవి ముగిసే వరకు నిరంతరంగా ఈ చలివేంద్రాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మే 6న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం చెన్నగౌని శ్రీధర్ గౌడ్‌కు ఆహ్వానం



ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): హయత్ నగర్ ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లో నూతనంగా నిర్మితమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మే 6, 2026న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా "బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్‌ను" ఆహ్వానించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఆలయ నిర్మాణం సామూహిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పవిత్ర కార్యక్రమానికి ఆయన తన వంతుగా ?11,000 విరాళాన్ని సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను సన్మానించి, భక్తి, సేవా భావం, ఆధ్యాత్మికత ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించే కేంద్రంగా, యువతలో సంస్కృతి మరియు విలువలను పెంపొందించే వేదికగా నిలవనుందని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కూడా ఈ ఆలయం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. పూజలు, ఉత్సవాల ద్వారా భక్తి భావాన్ని విస్తరించే ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# రామాంజనేయ కాలనీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హామీ





ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): నాగోల్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ కాలనీలో కొనసాగుతున్న సమస్యలపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందించారు. స్థానికుల వినతితో కాలనీలో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కాలనీలో గతంలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని నివాసితులు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో రూ.66 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులు పూర్తవడంతో పరిస్థితి మెరుగుపడిందని కృతజ్ఞతలు తెలిపారు. అయితే మిగిలిన 70 మీటర్ల డ్రైనేజీ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా కొన్ని వీధుల్లో కొత్త నీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న కుదురుమళ్ల సర్పంచ్ లాలప్ప

**రూ.30లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 29:::దుద్యాల (కుదురు మళ్ల ):వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం కుదురుమళ్ళ గ్రామంలో సర్పంచ్ రాం పురపు లాలప్ప ఆధ్వర్యంలో.. నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.రూ. 30లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ వివరించారు. అదేవిదంగా డ్వాక్రా భవనం నిర్మాణానికి రూ. 30లక్షలతో నిర్మిస్తున్న భవనాన్ని సర్పంచ్ తో పాటు స్థానిక నాయకులు పరిశీలన చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణాభి వృద్ధిలో భాగంగా ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామపంచాయతీ భవనం నిర్మాణం ద్వారా ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి రాధ,సంగాయి పల్లి సర్పంచ్ వెంక టయ్య ,ఉప సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, పలు గ్రామాల ప్రజాప్రతీనిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈగల్ పోలీసుల అవగాహన కార్యక్రమం డ్రగ్స్ సైబర్ మోసాలపై హెచ్చరికలు

భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం, సైబర్ క్రైం,సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వనపర్తి డీసిఆర్బి డీఎస్పీ,బాలాజీ నాయక్





వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్-29:ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బుధవారం నాడు 3వ రోజు కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్తంగా ఉద్యోగులు, సిబ్బంది మరియు సంస్థల ప్రతినిధులకు లింగ సమానత్వం, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం. తెలియని లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కార్యాలయాల్లో మహిళలపై ఎటువంటి వేధింపులు జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని, లింగ సమానత్వం ప్రతి సంస్థలో అమలు కావాలని కోరుతున్నాము. సురక్షితమైన పని వాతావరణం ఏర్పడితేనే సంస్థలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,మల్లికార్జున్, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్, భరోసా కోఆర్డినేటర్, శిరీష, షీ టీం సిబ్బంది, శ్రీనివాసులు, శ్రీశైలం, యాజిరెడ్డి,సైబర్ క్రైం, సిబ్బంది, విజయ్, లోకేష్, పవన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.




# పదవ తరగతి ఫలితాల్లో అద్భుత మార్కులు సాధించిన పంజుగుల గ్రామ విద్యార్థులు






**కల్వకుర్తి: నగర నిజం ఏప్రిల్ 29 పంజుగుల్ గ్రామానికి సింగపాకుల కిరణ్ కూతురు మరియు కుమారుడు ఇద్దరు కవలలు ఇద్దరు కూడా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివి అద్భుతమైన మార్కులు ప్రదర్శించడం జరిగింది. విధ్యార్థి జయ ప్రకాష్ నగర్ రెసిడెన్షియల్ లో చదివి 570/600 మార్కులు మార్కులు సాధించడం జరిగింది. విధ్యార్థిని నాగర్ కర్నూల్ రెసిడెన్షియల్ లో చదివి 565/600 మార్కులు సాధించడం జరిగింది.**

# నాగోల్ ప్రభుత్వ పాఠశాలల మెరుగైన ఫలితాలు 93% ఉత్తీర్ణతతో నాగోల్ జడ్.పీ.హెచ్.ఎస్ సత్తా

## ఉత్తీర్ణత శాతం పెరుగుదల విద్యార్థుల ప్రతిభకు అభినందనలు



**ఎం. అక్షయ 538 మార్కులు**



**వరుణ్ 526 మార్కులు**

ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): నాగోల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు ఈసారి పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చాయి. అధిక ఉత్తీర్ణత శాతంతో పాటు విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించడం విద్యా వర్గాలను ఆకట్టుకుంది. జడ్‌పీహెచ్‌ఎస్ నాగోల్ పాఠశాలలో 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 138 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఈ పాఠశాలలో బిందు శ్రీ 573 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, హర్షవర్ధన్ 553 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. ఇక జడ్‌పీహెచ్‌ఎస్ రాజీవ్ గాంధీ నగర్ పాఠశాలలో 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, 61 మంది ఉత్తీర్ణులై 79 శాతం ఫలితాన్ని సాధించారు. ఎం. అక్షయ 538 మార్కులతో ప్రథమ స్థానం పొందగా, వరుణ్ 526 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఈ పాఠశాలలో విద్యార్థులంతా ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విషయం గమనార్హం. ఈ ఫలితాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

30 గురువారం,ఏప్రిల్,2026

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సైబర్ మోసాలపై అప్రమాతంగా ఉండాలి**

**పానుగల్ ఎస్సై సి కురుమయ్య**






వనపర్తి జిల్లా : నగర నిజం ఏప్రిల్ 29 పానుగల్ మండలం బుధవారం నాడు పోలీస్ స్టేషన్లో పరిధిలోని రోజువారి వాహనాలు తనిఖీల్లో భాగంగా టూవీలర్లకు , ఫోర్ విల్లర్లకు ఈ విధంగా సూచనలు చేయడం జరిగింది సైబర్ మోసాలు పట్ల ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మద్యం తాగి వాహనాల పై ప్రయాణించవద్దని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని హెల్మెట్ ధరించాలి అన్నారు అలాగే సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమాత్రంగా ఉండాలని ఫేక్ మెసేజ్ లు ఫేక్ కాల్స్ లింకులు వచ్చిన వాటిని అప్రమాతగా ఉండాలని సూచించారు ఈ తనిఖీల్లో పాల్గొన్నవారు ఎస్సై పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): నాగోల్ పరిధిలోని బండ్లగూడ రోడ్‌లో ఉన్న పీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో చెంప పేటకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఎం. శ్రీనివాస్ రావు కుమారుడి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులైన భరణి మహిత లను కిషన్ రెడ్డి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో నిండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని వధూవరులను అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన సాక్షి టెక్నో స్కూల్

## టాప్ ర్యాంకులతో విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**స్కూల్ చైర్మన్ మహిజా రెడ్డి**



ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నగర నిజం): సాక్షి టెక్నో స్కూల్‌లో ఈ ఏడాది టెన్త్ క్లాస్ ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ ఫలితాల్లో పి. ఐశ్వర్య 572 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. బి. శివ 546 మార్కులతో రెండో స్థానం, కె. రోనక్ 518 మార్కులతో మూడో స్థానాన్ని సాధించారు. వి. రామాదేవి 508 మార్కులతో నాలుగో స్థానం, ఎం. నరేష్ 504 మార్కులతో ఐదో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా "స్కూల్ చైర్మన్ మహిజా రెడ్డి" మాట్లాడుతూ, విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల మార్గదర్శకత వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విజయ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. టాపర్లను అభినందించిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.




# నవ్య జ్యోతి మోడల్ స్కూల్‌కు ఎస్ఎస్సి ఫలితాల్లో అద్భుత విజయం



ఫైజాన్ 566/600



శ్రీవిద్య 563/ 600



అద్వాన్ 561/600

హయత్ నగర్, 29 ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్సి బోర్డు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆనంద్ కాలనీ, ఆర్టీసీ కాలనీ ఎదురుగా ఉన్న నవ్య జ్యోతి మోడల్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. విద్యార్థుల్లో ఫైజాన్ 566 మార్కులు, శ్రీవిద్య 563 మార్కులు, అడ్మన్ 561 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. 500కు పైగా మార్కులు 19 మంది విద్యార్థులు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తే ఎలాంటి విజయాన్నైనా అందుకోవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను అందుకోవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు. ఇలాంటి విజయాలు పాఠశాల ఖ్యాతిని పెంచడమే కాకుండా ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, ఇన్‌చార్జ్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్‌గా డా. కే. రామారావు ఏకగ్రీవం

**మే 5న ఒకరోజు నిరాహార దీక్షకు సన్నాహాలు**




రంగారెడ్డి, ఏప్రిల్ 28 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసి) సన్నాహక సమావేశం నాంపల్లిలోని టీజీవో భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో మే 5న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, కొంగరకలాన్‌లో నిర్వహించనున్న ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ దీక్షకు నాయకత్వం వహించేందుకు టీజీఓ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కే. రామారావును చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పి.ఆర్.సి అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఇ.హెచ్.ఎస్ సమస్యలు, సి.పి.ఎస్ రద్దు వంటి నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు మొత్తం 64 సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొని దీక్ష విజయవంతానికి తమ మద్దతు ప్రకటించారు.

## రావెల్లి గ్రామంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు కీలక సూచనలు




మెదక్ బ్యూరో, ఏప్రిల్ 29 (నగర నిజం) : తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ఐఆర్ఎఫ్ ఐఏసీఈ కోచింగ్ సెంటర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ స్కామ్‌లు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, సోషల్ మీడియా దుర్వినియోగం, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై విస్తృత అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు మరియు వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. యువత సైబర్ నేరాల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## తూప్రాన్‌లో ఎస్ఎస్సీ ఫలితాల్లో ప్రభంజనం



N .Anirudh 574/600



D.Sai Krishna 567/600

మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్, ఏప్రిల్ 29:మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గురుకుల బాలురు, బాలికలు మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 2025-26 ఎస్ఎస్సీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చారు. మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించి ప్రతిభను చాటుకున్నారు. గురుకుల పాఠశాల విద్యార్థి ఎన్. అనిరుద్ 600లో 574 మార్కులు సాధించి ముందంజలో నిలిచాడు. డి. సాయి కృష్ణ 567 మార్కులు, జె. వినయ్ మరియు టీ. కార్తీక్ ఇద్దరూ 563 మార్కులు సాధించారు. గురుకుల బాలికల దాతర్‌పల్లి పాఠశాలలో జి. సాత్విక 567 మార్కులు సాధించగా, తూప్రాన్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని జి. గీతిక 564 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా తూప్రాన్ మండల ఎంఈఓ పార్వతీ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. మంచి ఫలితాలకు కృషి చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీ రామానుజన్ హై స్కూల్‌లో 100 శాతం ఫలితాలు




హయత్ నగర్, 29 ఏప్రిల్ 2026 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్సి బోర్డు 2026 బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్‌లో ఉన్న శ్రీ రామానుజన్ హై స్కూల్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా అత్యుత్తమ ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ పాఠశాల విద్యార్థుల్లో బి. సచిత 585 మార్కులు, ఎల్. బాలాదిత్య 584, యం. నిత్యశ్రీ వర్షిని 583 మార్కులు, ఎండి. అజార్ పాష 583 మార్కులు, పి. ప్రణతి 582 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. అదనంగా 550 పైగా మార్కులతో 20 మంది విద్యార్థులు, 500 పైగా మార్కులతో 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ పద్మావతి, ప్రిన్సిపల్ జి. వెంకట్ రెడ్డి, డైరెక్టర్ జి. సరిత, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా సిటీ హైస్కూల్‌కు 100 శాతం ఫలితాలు

## హయత్ నగర్ మండలంలో ప్రభంజనం



జెల్లా యశ్వితా 588 /600



బొడ్డుపల్లి దివ్య 583/600



డిల్లీ అస్మిత రెడ్డి 579/600

హయత్ నగర్, 29 ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు 2026 బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హయత్ నగర్ డివిజన్లోని మెగా సిటీ హైస్కూల్ అద్భుత విజయాన్ని సాధించింది. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల ప్రతిభతో హయత్ నగర్ మండలంలో ప్రభంజనం సృష్టించారు. ఈ పాఠశాల విద్యార్థుల్లో జెల్లా యశ్విత 588 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకోగా, బొడ్డుపల్లి దివ్య 583 మార్కులు, డిల్లీ అస్మిత రెడ్డి 579 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మిగతా విద్యార్థులు కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బారావు, డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ విజయోత్సవంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# 575 మార్కులతో లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు













వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 29 బుధవారం నాడు విడుదల 2025 -26 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో పానగల్ మండలం పరిధిలోని తెల్లాలపల్లి గ్రామంలో లిటిల్ స్టార్ హై స్కూల్ ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు విజయభేరి ప్రతిభ కనబరిచారు పాఠశాలకు చెందిన కుందేళ్ళ పూజిత 571 మార్కులు మరియు డి వెంకటేష్ 571 మార్కులతో పానగల్ మండల టాపర్గా నిలిచారు...558 మార్కులతో కే భవ్య పాఠశాలలోని ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరితోపాటు 28 మంది విద్యార్థులకు 500 పై మార్కులు సాధించడం జరిగిందనీ లిటిల్ స్టార్ హై స్కూల్ కరస్పాండెంట్ కాక ఆంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు , విద్యార్థుల కృషి , క్రమశిక్షణ, పట్టుదల మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు తెలియజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక పరిజ్ఞానాన్ని అందిస్తున్న లిటిల్ స్టార్ హై స్కూల్ ను ప్రజలు ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు..భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించి గొప్ప విద్యార్థులని లిటిల్ స్టార్ హై స్కూల్ నుంచి అందిస్తామని తెలిపారు.

# అక్రమార్కుల అడ్డాగా మున్సిపాలిటీ కార్యాలయం






**అనుమతులు లేకపోయినా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న భవన నిర్మాణాలు**

**ప్రభుత్వం ఇచ్చే జీతాలు తక్కువటా...? అందుకే అక్రమ సంపాదన పై అధికారులకు మక్కువటా...?**

**రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణాలు... ముడుపులకు ముచ్చట పడుతున్న అధికారులు...**

**అధికారుల కనుసన్నాల్లో సెల్లార్లు కమర్షియల్ బహుళ అంతస్తుల భవనాలు**

**బోర్డులు నాటిన భూముల్లో భారీ భవనాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**

**మున్సిపల్ నిబంధనలు ఏటిలో కలుస్తున్నాయని స్థానికుల మండిపాటు**

**గృహ నిర్మాణాల రద్దు కారణంగా మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండి**

**బాధ్యతలు మరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**దొడ్డి దారిన కోట్లు దండుకుంటున్న అధికారుల ఆస్తులపై దర్యాప్తు చేపట్టాలని విన్నపాలు**

నగర నిజం న్యూస్ . తేదీ 29. ఏప్రిల్

జవహర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం అక్రమార్కుల అడ్డగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ నిబంధనలను ఉల్లంఘించి రోడ్ల స్థలాలను ఆక్రమిస్తూ ప్రధాన రహదారులపై భారీ సెల్లార్ లు బహుళ అంతస్తుల కమర్షియల్ భవన నిర్మాణాలు కొనసాగిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని చోద్యం వహిస్తు మున్సిపాలిటీ నిబంధనలకు విఘాతం కల్పిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు భవిష్యత్తు తరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నగరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పురపాలక నిబంధనల ప్రకారం ఒక ప్లాట్ లో నిర్మాణం చేపట్టాలంటే గోడ సరిహద్దు నుండి కొంత స్థలాన్ని వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాలి అనే నిబంధనలను ఏమాత్రం జవహర్ నగరం పురపాలక సంఘం అధికారులు పాటించక పోవడమే కాకుండా ఏకంగా ఇరువైపులా రోడ్లను ఆక్రమిస్తూ భారీ వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగే విధంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ పలుచోట్ల మూడు నాలుగు అంతస్తులు సెల్లార్ల తో కూడిన కమర్షియల్ భవన నిర్మాణాలు వ్యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ చీమకుట్టినంత చలనం లేకుండా స్థానికుల నుండి వస్తున్న ఫిర్యాదులను ఏమాత్రం లెక్క చేయకుండా విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తు జవహర్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు బగ్గుమంటున్నారు

**దొడ్డిదారిన దోపిడీకి పాల్పడుతున్న అధికారులను విధుల నుండి తొలగించాలి**

జవహర్ నగర్ ప్రాంతంలో గృహ నిర్మాణాలకు అనుమతులు లేకపోవడం అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడేందుకు సులువైన మార్గం అయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ఆరు సంవత్సరాల నుండి గృహ నిర్మాణాలకు అనుమతులు లేవంటూ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామంటూ తొలుత నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి తెరచాటుగా భవన నిర్మాణం పనులు సాఫీగా కొనసాగాలంటే గ్రౌండ్ ఫ్లోర్ భవన నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు మొదటి అంతస్తు నిర్మాణానికి ఒక లక్ష యాభై వేలు రెండవ అంతస్తుల నిర్మాణానికి రెండు లక్షలు అంతకుమించి మునిసిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మించే బహుళ అంతస్తుల నిర్మాణాలు సెల్లార్లతో కూడిన కమర్షియల్ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు పెద్ద మొత్తంలో ఒప్పందం చేసుకుంటూ అంతా మా ఇష్టం మేమే రాజులం మేమే మంత్రులం అన్నట్లుగా అనుమతులు లేని భవన నిర్మాణాల తతంగాన్ని కొనసాగిస్తూ అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు అధికారులు ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా బాధ్యతయుతంగా విధులు నిర్వహించిన యెడల గృహ నిర్మాణాలకు అనుమతులు లేకుండా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వందలాదిగా భవన నిర్మాణాల తతంగం ఏలా కొనసాగుతుందని అనుమతులు లేకుండా నిర్మించే భవన నిర్మాణాలను అరికట్టేందుకు అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూడకపోవడం లో ఆంతర్యం ఏమిటీ...? అని ప్రశ్నిస్తున్నారు అధికారులు దొడ్డి దారిన దోపిడీకి పాల్పడుతున్నారు అనడానికి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ భవన నిర్మాణాలు నిలువెత్తు నిదర్శనం కాదా...? అని నిలదీస్తున్నారు

**జిల్లా కలెక్టర్ జిహెచ్ఎంసి అధికారులు దృష్టి సారించాలి**


**అధికారుల అక్రమాస్తులపై దర్యాప్తు జరిపించాలి**

ప్రభుత్వం ఇచ్చే జీతాల కన్నా అక్రమ మార్గంలో వచ్చే అధిక సంపాదనకు ఆసక్తి చూపుతూ అధికారులు మున్సిపల్ నిబంధనలు ఏ మాత్రం పాటించకుండా స్థానికుల ఫిర్యాదులను లెక్కచేయకుండా అనుమతులు లేకుండా నిర్మాణం అవుతున్న భవన నిర్మాణాలను అరికట్టేందుకు ఏ మాత్రం సుముఖత చూపకుండా వందలాదిగా వెలుస్తున్న అనుమతులు లేని భవన నిర్మాణాలను ప్రోత్సహిస్తూ విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపించి అధికారుల తీరు పై స్థానికల నుండి వెలువడుతున్న ఆరోపణలు నిజమని రుజువైన యెడల విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరించి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావిచ్చినందుకు అధికారులను పూర్తి బాధ్యులను చేస్తూ తగు చర్యలు తీసుకొని ఆరు సంవత్సరాల వ్యవధిలో అక్రమ మార్గంలో దోపిడి చేసిన అక్రమ ఆస్తులపై సోదాలు నిర్వహించి అక్రమ ఆస్తులను జప్తు చేసి జవహర్ నగర్ లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణమైన గృహ నిర్మాణాలపై చర్యలు తీసుకొని గృహ నిర్మాణాలకు పూర్తి అనుమతులు లభించే సదవకాశాన్ని స్థానికులకు కల్పించి జవహర్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రగతి హై స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో ఘన విజయం



హయత్ నగర్, 29 ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు 2026 బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి హై స్కూల్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ఫలితాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల విద్యార్థుల్లో తేజస్విని 573 మార్కులు, లావణ్య 568 మార్కులు, యశ్వంత్ 566 మార్కులు, మౌఖిక 563 మార్కులు, కే సోని 530 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభను కనబరిచారు. ఇతర విద్యార్థులు కూడా 500 పైగా మార్కులు సాధించడం ద్వారా పాఠశాలకు మరింత కీర్తి తీసుకువచ్చారు. మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత ఫలితమే ఈ విజయం అని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ విజయోత్సవంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన

## కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ మహానంది రెడ్డి



గద్వాల జిల్లా: నగర నిజం ఏప్రిల్ 29 కేటి దొడ్డి : మండల పరిధిలోని బుధవారం నాడు పదవ తరగతి ఫలితాలు విడుదల ఆయన సందర్భంగా కొండాపురం పాఠశాలల్లో మొత్తం 38 మంది పరీక్ష రాయగా 38 మంది విద్యార్థులు పాసైన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి ఉత్తీర్ణతకు తీర్చిదిద్దిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : మునుముందు ఇదే స్ఫూర్తితో ఇదే వరవడిని కొనసాగిస్తూ పై చదువులు చదివి మీ తల్లిదండ్రులకు మన గ్రామాలకు మన మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు కొండాపురం గ్రామం చదువులో వెనుకబడింది ఒకప్పుడు ఇప్పుడు దానికి విరుద్ధంగా తన చెత్త రికార్డులను తుడుసి వేస్తూ టాప్ ఫస్ట్ తీసుకురావడం చాలా సంతోషం వ్యక్తం చేశారు.మొత్తంగా 100% ఉత్తీర్ణత సాధించిన కొండాపురం గ్రామం చదువు రారాజుగా నిలిచింది అని కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ మహానంది రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ ఆధ్వర్యంలో రైతులకు సమతుల్య ఎరువులపై అవగాహన




జడ్చర్ల, 29 ఏప్రిల్ (నగర నిజం) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఖిష్టంపల్లి గ్రామంలో ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ ఆధ్వర్యంలో సమతుల్య ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీలో ప్రారంభించిన ఎరువుల సమతుల్య వాడకంపై విస్తృత ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఖిష్టంపల్లి గ్రామానికి చెందిన 41 మంది రైతులు పాల్గొన్నారు. సుస్థిర పోషక నిర్వహణ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, నేల పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం ఎంత అవసరమో తెలియజేశారు. కేవలం యూరియాపైనే ఆధారపడకుండా సమతుల్యంగా ఎరువులు వాడాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పంట ఉత్పాదకత తగ్గిపోవచ్చని హెచ్చరించారు.రైతులలో చాలా మంది నేల పరీక్షలు చేయించుకోకపోవడంతో, నేల విశ్లేషణ ప్రాముఖ్యతను వివరించి, దానిని ఎలా చేయించుకోవాలో మార్గదర్శనం ఇచ్చారు. అలాగే నిరంతర వరి సాగును తగ్గించి, పప్పుధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు వంటి ప్రత్యామ్నాయాలను అనుసంధానం చేయాలని సూచించారు.సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, కంపోస్టింగ్, జీవ ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక నిర్వహణ సాధ్యమవుతుందని వివరించారు. రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించడంలో జీవ ఎరువుల పాత్ర కీలకమని తెలిపారు. విత్తన శుద్ధి విధానాలను ప్రదర్శించి, ఎరువుల సరైన వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఐసిఏఆర్-సిఆర్ఐడిఏకు చెందిన శాస్త్రవేత్తలు డా. బి. సంజీవ రెడ్డి, డా. టి.వి. ప్రసాద్, డా. వి. విషా కుమారి సమన్వయం చేశారు. జడ్చర్ల వ్యవసాయ విస్తరణ అధికారి నరసింలు రైతులను సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శంషాబాద్ ఎస్.ఆర్.డి.జి స్కూల్ విద్యార్థులు

**స్కూల్ టాపర్ గా వంశిత ( 570), రెండవ స్థానంలో స్నేహాంజలి (542), మూడవ స్థానంలో మంచర్ల అలేఖ్య (541)**

**ఫలితాల్లో దుమ్మురేపిన బాలికలు**

**విద్యార్థులకు అభినందనలు తెలిపిన స్కూల్ యాజమాన్యం**

**విద్యార్థులను అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ నలంద**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి) బుధవారం నాడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఎస్ ఆర్ డి జి స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.మొత్తం 54 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా ఇందులో ఒక్క విద్యార్థి తప్ప 53 మంది విద్యార్థులు పాస్ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్కూల్ సిబ్బంది, యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. వీరిలో వంశిత (570) మార్కులతో స్కూల్ టాపర్ గా నిలవగా.... స్నేహాంజలి (542) రెండవ స్థానంలో, మంచర్ల అలేఖ్య (541) మార్కులతో మూడవ స్థానంలో నిలవడం విశేషం. అదేవిధంగా భాగ్య (536), మోక్ష శ్రీ (536), మయూరి (534), సిరి (529), ప్రియాంశు (512), అనుప్రియ (511), కీర్తి (511), రోహిత్ (510), శ్రీవిద్య (508), దేవర్శిని (505), అక్షయ (500) మార్కులతో దుమ్ము రేపారు. అయితే పదో తరగతి ఫలితాల్లో 54 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల్లో అధిక శాతం బాలికలే పై చేయిగా నిలిచారు. అయితే 54 మంది విద్యార్థుల్లో ఒక విద్యార్థి మాత్రం ఒక సబ్జెక్టులో ఫెయిల్ కావడం గమనార్హం. మరోవైపు 570 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచిన వంశిత, 542 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన స్నేహాంజలి, 542 మార్కులతో మూడవ స్థానంలో నిలిచిన మంచర్ల అలేఖ్య తో పాటు ఇతర విద్యార్థులను స్కూల్ యాజమాన్యంతో పాటు ప్రిన్సిపల్ నలంద తదితర ఉపాధ్యాయులు ప్రశంసలతో ముంచెత్తారు. తమ స్కూల్ విద్యార్థులు ఎంతో కష్టపడి 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటడం గర్వంగా ఉందని ప్రిన్సిపల్ నలంద పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.




# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కరాటే విద్యార్థులను అభినందించిన ఏసిపి లక్ష్మీనారాయణ

**బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులకు అభినందనలు**

**కరాటే తో పాటు చదువులోను రాణించాలి**

**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**




హైదరాబాద్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి) హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో ఇటీవల జరిగిన గిన్ని స్ వరల్డ్ రికార్డ్ లో భాగంగా జరిగిన అతి పెద్ద కరాటే ప్రదర్శనలో పాల్గొన్న షాద్నగర్ యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులకు బుధవారం షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ తమ కార్యాలయంలో విద్యార్థులను మరియు కరాటే మాస్టర్లను అభినందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ... విద్యార్థులు కరాటే తో పాటు చదువులో కూడా రాణించాలని కరాటే లో ఉన్నత స్థాయికి ఎదగాలని మొబైల్ ఫోన్లను వాడకుండా కరాటే మరియు ఇతర క్రీడలు ఆడుకోవాలని సూచించారు. దీంతో విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ తో పాటు యాదవ్ బుడోఖాన్ కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ జర్నలిస్ట్ నరేందర్ నాయక్, మాస్టర్ ఉత్తేజ్ మాస్టర్ శ్రీను నాయక్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి మాంచానమ్మ తల్లి 11వ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహణ






పోలవరం జిల్లా, 29 ఏప్రిల్ (నగర నిజం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం జిల్లా చింతూరు ఉప విభాగం కూనవరం మండలం పెద్దఆర్కూర్ గ్రామంలో వెలసిన శ్రీ దేవి మాంచానమ్మ తల్లి 11వ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ జాతర భక్తుల సందోహంతో ఎంతో వైభవంగా సాగింది.జాతరలో భాగంగా మూడో రోజున అమ్మవారు గ్రామ సమీపంలోని అటవీ కొండపై ఉన్న గద్దెపైకి చేరుకుని భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం ప్రారంభమైన ఈ మహోత్సవం మంగళవారం వరకు కొనసాగింది. మొదటి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించగా, రెండో రోజు అమ్మవారి గడ్డ వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ జాతరను గిరిజన సంప్రదాయాలను పాటిస్తూ అమ్మవారిని ఇలవేల్పుగా కొలిచే పూజారి రామారావు మాస్టర్ గత 11 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో గ్రామస్థుల సహకారంతో నిర్వహిస్తున్నాడు. జాతర నిర్వహణలో గ్రామస్థుల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది.మంగళవారం నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్న అరుణాచలం దేవస్థానం వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి అమ్మవారికి కుంకుమ, పసుపు పూజలు నిర్వహించాడు.గౌరవ అతిథులుగా సంచార తెగల సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న చేవ్వ చిత్తరంజన్, హిందూ ధర్మ ప్రచారంలో సేవలందిస్తున్న గోపాల్ నాయుడు, రంపచోడవరం ప్రాంతానికి చెందిన హిందూ ధర్మ ప్రచారకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతర విజయవంతం కావడంలో గ్రామస్థులు, భక్తులు ముఖ్య పాత్ర పోషించారు.

# పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష



వనస్థలిపురం, 29 ఏప్రిల్ (నగర నిజం) : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు ఐదేళ్ల కారాగార శిక్ష విధించింది. క్రైమ్ నంబర్ 872/2025 కింద భారత న్యాయ సంహిత 64వ సెక్షన్, పోక్సో చట్టం సెక్షన్ 5 చదవబడిన 6 ప్రకారం నమోదైన ఈ కేసులో రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్ లోని ప్రత్యేక సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది.కోర్టు విచారణలో నిందితుడు గొనగంటి రామారావు అలియాస్ వనగంటి రామారావు దోషిగా తేలింది. అతను కృష్ణ జిల్లా వీరుల్లపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం వనస్థలిపురం కమలానగర్ ప్రాంతంలో నివాసం ఉంటూ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.కోర్టు నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ 5,000 రూపాయల జరిమానా విధించింది. బాధితుడికి 1,00,000 రూపాయల పరిహారం కూడా మంజూరు చేసింది.ఈ కేసును విచారించిన దర్యాప్తు అధికారి మహేష్, అప్పటి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఐజీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అభియోగపక్షం తరపున బోద్దు భిక్షపతి గౌడ్ వాదనలు వినిపించారు. సీడీవోలు యాదగిరి, ప్రవీణ్, షఫీ, బ్రీఫింగ్ అధికారి శోభ, లైజన్ అధికారి మహేందర్ తదితరులు అభియోగపక్షం తరపున హాజరయ్యారు.

# అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఫింగర్ ప్రింట్స్ నూతన ఎస్సై: పింకీ కుమారి

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలపై ఖచ్చితమైన దర్యాప్తు పోలీసు గౌరవం పెంచాలి

## అదనపు ఎస్పీ:రాజేష్ మీనా, ఐపీఎస్., సూచించారు



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ -29 వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నాడు, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి పింకీ కుమారి అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.,ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పిఎస్పీ గారు నూతన ఫింగర్ ప్రింట్ ఎస్సై శుభాకాంక్షలు తెలియజేశారు.సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఫింగర్ ప్రింట్ ఎస్సైగా విధులు నిర్వహించిన పింకీ కుమారి, బదిలీపై వనపర్తి జిల్లాకు నియమితులయ్యారు.ఇప్పటివరకు వనపర్తి ఫింగర్ ప్రింట్ ఎస్సైగా సేవలందించిన రవిసాగర్ జిల్లాకు నాగర్ కర్నూల్ బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుత...నేరం జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం కీలక పాత్ర పోషిస్తుందని, ఆధారాలను శాస్త్రీయంగా సేకరించడం ద్వారా నేర దర్యాప్తు వేగవంతం అవుతుందని తెలిపారు. డీఎన్ఏ శాంపిల్ కలెక్షన్ కిట్, బాడీ ఫ్లూయిడ్ సేకరణ పరికరాలు, రక్త నమూనాల సేకరణ, టూల్ కిట్, ఎల్ఈడి సెర్చ్ లైట్లు, గ్యాస్ డిటెక్టర్ వంటి ఆధునిక పరికరాలను సమర్థంగా వినియోగించి నేర ఆధారాలను భద్రపరిచి, ఫోరెన్సిక్ సాంకేతికతతో ఖచ్చితమైన ఫలితాలను సాధించాలని సూచించారు.నేరాలను త్వరితగతిన ఛేదించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలని హితవు పలికారు.

# సరస్వతి శిశు మందిర్ స్కూల్ అద్భుత ఫలితాలు



సరస్వతి నగర్, 29, ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు 2026 బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సరస్వతి నగర్ లోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారు. ఈ పాఠశాల విద్యార్థుల్లో కే. చైత్ర 595 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చగా, శ్రీ వర్ధన్ 582 మార్కులతో మెరుగైన ప్రదర్శన చూపించారు. మిగతా విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రధాన చార్యులు శివ లీల మాట్లాడుతూ ..విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు కృషి చేశారని, అందించిన శిక్షణ ఫలితంగా ఈ అద్భుత మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు.విద్యార్థుల విజయోత్సవంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లష్కర్‌గూడలో ప్రజా బాట కార్యక్రమంలో ట్రాన్స్ ఫార్మర్ల ప్రారంభం



అబ్దుల్లాపూర్ మెట్, 29 ఏప్రిల్ (నగర నిజం) : ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ సెక్షన్ పరిధిలోని లష్కర్ గూడ గ్రామంలో కొత్తగా 100 కెవిఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాస్కర్ గూడ సర్పంచ్, గ్రామస్తులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ నరేందర్ మాట్లాడుతూ..వేసవి చర్యల ప్రణాళికలో భాగంగా ఈ ప్రాంతంలో మొత్తం 15 ట్రాన్స్ ఫార్మర్లు 100 కెవిఏ సామర్థ్యంతో, మరో 4 ట్రాన్స్ ఫార్మర్లు 160 కెవిఏ సామర్థ్యంతో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగం పెరిగే వేసవి కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు వల్ల వోల్టేజ్ సమస్యలు తగ్గి, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేపు రెండవ దఫా రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం -చైర్మన్ నారాయణ రెడ్డి





రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం జారీ చేయనున్న అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి అక్రెడిటేషన్ కమిటీ రెండవ దఫా సమావేశం శుక్రవారం నాడు జరుగుతుందని కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రకటించారు.అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి విధి విధానాలు పరిశీలించడానికి ఉద్దేశించి కమిటీ మొదటి సమావేశం బుధవారం నాడు జరిగింది. కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సమావేశమైన అక్రిడిటేషన్.... కార్డులో జారీకి సంబంధించి విధి విధానాలు, జర్నలిస్టుల విద్యార్హతలతో పాటు పారదర్శకత తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. ఈ నేపథ్యంలో మరోసారి మే 1వ తేదీన శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో రెండవ దఫా సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల వరకు కమిటీ సభ్యులంతా ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# ముచ్చింతల్ పంచాయతీ పాలనపై డీపీఓ అసహనం

**ముచ్చింతల్ గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ సురేష్ మోహన్**

**చెత్తను సేకరించి తగలబెడుతుండడం పట్ల పంచాయతీ కార్యదర్శి తీరుపై డీపీఓ ఆగ్రహం**

**సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్ జారీ చేసిన డీపీఓ సురేష్ మోహన్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామ అభివృద్ధి విషయంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు రంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్. విధి నిర్వహణలో బాధ్యతా రాహిత్యం పై తక్షణమే సమాధానం ఇవ్వాలని ఆయన స్థానిక సర్పంచ్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది.గ్రామంలో ప్రజల నుండి సేకరిస్తున్న చెత్తను కాల్చి వేస్తుండడంతో పాటు వైకుంఠధామం లో బోరు మోటర్ నీరు నిరంతరాయంగా వృధా పోతుండడం, నర్సరీలో మొక్కలు మొలకత్తక పోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సర్పంచ్ తీరుతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి బాధ్యతా రాహిత్యం పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన డీపీఓ సురేష్ మోహన్.... తక్షణమే సమాధానం ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా డీపీఓ సురేష్ మోహన్ శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామపంచాయతీని ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని కంపోస్ట్ యార్డు ను ఆకస్మికంగా సందర్శించిన డీపీఓ సురేష్ మోహన్.... గ్రామంలో ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్తను కాల్చివేస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా వైకుంఠధామం లో బోరు మోటార్ నిరంతరాయంగా నడుస్తుండడం, మీరు వృధాగా పోతుండడం పట్ల డీపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. మరోవైపు గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కలు పూర్తిగా వాడిపోవడం చూసిన డీపీఓ సురేష్ మోహన్..... గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి బాధ్యతా రాహిత్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం పై సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధి నిర్వహణలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా డీపీఓ సురేష్ మోహన్ అధికారులు హెచ్చరించారు.

# గులాబీ నేత రాచమల్ల జయసింహాకు మాతృ వియోగం

**గుండెపోటుతో మృతి చెందిన రాచమల్ల పెంటమ్మ**

**పెంటమ్మ మృతి పట్ల గులాబీ పార్టీతో స్థానిక నేతల దిగ్భ్రాంతి**

**రాచమల్ల జయసింహ కు ప్రగాఢ సానుభూతి తెలిపిన పార్టీ నేతలు**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాచమల్ల జయసింహ తల్లి రాచమల్ల పెంటమ్మ గుండెపోటుతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పెంటమ్మ.... బుధవారం సాయంత్రం ఉన్నట్లుండి గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ (118), కొత్వాల్ గూడ (119) డివిజన్ లాక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచమల్ల జయసింహ తల్లి రాచమల్ల పెంటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయితే బుధవారం సాయంత్రం ఉన్నట్లుండి పెంటమ్మకు గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించే లోగా కన్నుమూశారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర నేత, ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ, పార్టీ శంషాబాద్ (118) డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి, కొత్వాల్ గూడ (119) డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్, పార్టీ రెండు డివిజన్ల కోఆర్డినేటర్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్, పార్టీ శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల మహిళా అధ్యక్షురాలు మదుపతి పరమేశ్వరి నరేందర్, బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు తదితర నేతలు రాచమల్ల పెంటమ్మ ఆఖస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గులాబీ పార్టీ సీనియర్ నేతలు బైరమోని మల్లేష్ ముదిరాజ్, రాచమల్ల రమేష్, పోతుగంటి జగ్గయ్య, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, జీవీ పవిత్ర సాగర్ తదితర నేతలు సైతం రాచమల్ల పెంటమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె తనయుడు పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ తోపాటు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**పెంటమ్మ మృతి పట్ల రాచమల్ల సురేష్ దిగ్భ్రాంతి**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాచమల్ల జయసింహ తల్లి రాచమల్ల పెంటమ్మ గుండెపోటుతో మృతి చెందడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నేత, ఎస్.వి.జి డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ రాచమల్ల సురేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెంటమ్మ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాచమల్ల సురేష్..... ఆమె తనయుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాచమల్ల జయసింహ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా మన్కర్ సచిన్- గీత దంపతుల వివాహా వేడుక

## వధూవరులను ఆశీర్వదించిన పలువురు నేతలు







రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నగరనిజం ప్రతినిధి) గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారి మన్కర్ కృష్ణ - గీత దంపతుల కుమారుడు సచిన్- గీత వివాహ వేడుక ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్ లోని తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన మన్కర్ సచిన్- గీత వివాహ వేడుకలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, శంషాబాద్ వాసులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వివాహ వేడుకలో పాల్గొన్న శంషాబాద్ బీజేపీ సీనియర్ నేత కొలను జగ్జీవన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మంచర్ల శ్రీనివాస్, మద్ది జగదీశ్వర్ రెడ్డి (జీహెచ్ఎంసీ అధికారి),మన్కర్ అనిల్ కుమార్, గొల్లపల్లి జగన్,రజక సంఘం నేతలు నాగేశ్వరరావు, రాజు, రమేష్ తదితరులు నూతన వధూవరులు మన్కర్ సచిన్- గీత ను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.

# కొత్తపేట వాసవి కాలనీ లోని వారాహి టిఫిన్స్‌లో అన్ని రకాలైన టిఫిన్లు లభ్యం





కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ లోని వాసవి కాలనీలో అష్టలక్ష్మి టెంపుల్ దారిలో ప్రొప్రైటర్ నాగార్జున్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన వారాహి టిఫిన్స్ లో అన్ని రకాలైన టిఫిన్లు ఎంతో రుచికరంగా లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన టిఫిన్లు ఇడ్లీ, దోశ, వడలు, పూరీలు, సరికొత్త రుచితో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు అయితే గీ కారం దోశ, పిజ్జా దోశ, పెసరట్టు, రాగి దోశ మా వాసవి టిఫిన్స్ లో ప్రత్యేకం అని పేర్కొన్నారు. మా దగ్గర తయారు చేసే టిఫిన్స్ లలో మైదా అట్లాగే ఫామ్ ఆయిల్ ఉండవని, అతంటిక్, ఇంట్లో తయారు చేసిన విధంగా హోమ్లి ఫుడ్ అని అన్నారు. మాకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని అన్నారు. వచ్చిన కస్టమర్ మళ్లీ మళ్లీ వస్తారని అలాంటి టేస్ట్ మా వద్ద ఉంటుందని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మా టిఫిన్స్ ను ఆస్వాదించండని కోరారు. మరిన్ని వివరాల కొరకు 8328102943 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.




# నాగోల్ బండ్లగూడలోని కెఫే ఫోల్హాలో రుచికరమైన వెజ్ అండ్ నాన్వెజ్ ఫుడ్ ఐటమ్స్






నాగోల్/నగర నిజం : నాగోల్ బండగూడ ఆనంద్ నగర్ వెళ్లే దారిలో అయ్యంగారి బేకరీ పైన ప్రొప్రైటర్ అశ్వంత్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల ఏర్పాటుచేసిన కెఫే ఫోల్హాలోరుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా అశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద వెజ్ అండ్ నాన్వెజ్ ఫుడ్ ఐటమ్స్ కాంటినెంటల్, బిర్యానీ, చైనీస్, కంబో పాక్స్, మిల్క్ షేక్స్, పిజ్జా, బర్గర్ ఎంతో రుచికరంగా హైజానిక్ గా అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ లో ప్రతి ఒక్కటి ఉంటుందన్నారు. ఇంత మంచి ప్లేస్ లో ప్రైవసీగా ప్రశాంతంగా లైటింగ్ లో మీరు ఆర్డర్ చేసిన ఫుడ్ తినుకుంటూ క్రికెట్, మూవీస్, ఎంటర్టైన్మెంట్ చూసుకోవచ్చు అని అన్నారు. ఇలాంటి ప్లేస్ ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఎక్కడ లేదని తెలిపారు. స్విగ్గి జొమాటో, ఇతర ఆన్లైన్ లో మా ఫుడ్ ఆర్డర్ చేసుకోవచ్చని అన్నారు. రెండు కిలోమీటర్ల పరిధిలోపు వేయి రూపాలకు పైగా బిల్లు చేస్తే ఉచిత హోమ్ డెలివరీ ఉంటుందని పేర్కొన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9121139238 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

